HICON SERIES

CLASS 5 TERM-1

# తెలుగు భారతి

LESSON 4






CLICK HERE TO ACTIVATE

LESSON

# 4. సరోజినీ దేవి (ఆత్మకథ)



నేను చక్కగా పాటలు పాడేదాన్ని. నా మాటలు ఎంతో మధురంగా ఉంటాయి. అందుకే నన్ను "భారత కోకిల" అని ఆప్యాయంగా పిలుస్తారు. ఇంతకీ నేనెవరో మీకు అర్థం అయిందనుకుంటాను. నాపేరే సరోజినీదేవి. నేను ప్రఖ్యాత ఆంగ్ల కవయిత్రిని మరియు స్వాతంత్ర్యోద్యమ నాయకురాలను.

నేను క్రీ.శ.1879 ఫిబ్రవరి 13వ తేదీన అఘోరనాథ చటోపాధ్యాయ, మరియు వరద సుందరీదేవిలకు హైదరాబాద్‌లో జన్మించిన ఎనిమిది మంది సంతానములో పెద్దదానిని. మానాన్నగారు జనగణమన గీతరచయిత అయిన శ్రీరవీంద్రనాథ్ ఠాగూర్‌కు మిక్కిలి ప్రియమైనవాడు. నా తల్లిదండ్రులు స్త్రీ విద్యాభిమానులు. ఆ సంకల్పంతో వారు బాలికల కాలేజీని స్థాపించారు.

నా 12వ ఏటనే మద్రాసువెళ్ళి, మెట్రిక్ పరీక్ష వ్రాసి రాష్ట్రానికంతటికీ ప్రథమురాలుగా కృతార్థురాలనైనాను. నేను పదమూడవ ఏట జబ్బుతో మంచం పట్టాను. మంచం మీద ఉండి రెండువేల పంక్తులతో పద్యనాటకాన్ని వ్రాశాను. నా మొట్టమొదటి కవితలన్నింటినీ కలకత్తా నేషనల్ లైబ్రరీలో జాగ్రత్త చేసారు.

నాకు ఆంగ్ల కవయిత్రిగా మంచిపేరు వచ్చింది. 'ప్రేమ' అనే చక్కని కవితను వ్రాశాను. 'మెహర్‌మునీర్' అనే ఆంగ్లనాటకాన్ని వ్రాశాను. నైజాం ప్రభువు దానిని మెచ్చుకొని నాకు ఇంగ్లండులో చదువుకయ్యే ఖర్చునంతా భరిస్తానన్నారు. నేను బంగారు వాకిలి (Golden threshold) అనే ఆంగ్లకావ్యమును రచించాను. పిమ్మట చావుపుట్టుకలు, కాలవిహంగం, విరిగిన రెక్క అనే కావ్యాలను వ్రాశాను.

1898 డిసెంబరు 2వ తేదీన డాక్టరు ముత్యాల గోవిందరాజులు నాయుడు గారిని కులాంతర వివాహమాడాను. నా కవితలలో భారతదేశపు సంప్రదాయాలు అతి మనోహరంగా, సుకుమారంగా మనవారు గర్వపడి మురిసేలా వ్రాశాను. గోరింటాకు, పల్లకీబోయీలు, తూర్పు తీరపు జాలర్లు, తిరుగలిరాళ్ళు మొదలైన వాటి మాటలలోని తీయదనాన్ని, పాటలలోని హాయిని, తోటలలోని అందాన్ని కన్నులకు కట్టినట్లు వ్రాశాను. నేను ఇంగ్లీషులో రచించినా అందులో బెంగాలీ, ఉర్దూ కవితల పద్ధతులలో గూడా అందంగా వ్రాశాను. నా కవితలు సంగీతం పాడినట్లుగా ఉంటాయి. నా రచనలు ఫ్రెంచి, జర్మనీ భాషలలోనికి గూడా అనువాదం చేయబడినవి. బ్రిటన్‌లోని రాయల్ సొసైటీ ఆఫ్ ది లిటరేచర్‌కు 1914లో నన్ను సభ్యురాలుగా ఎన్నుకొన్నారు.

నాకు గోపాలకృష్ణ గోఖలేతో పరిచయమేర్పడింది. ఆయన బోధనలు నన్ను రాజకీయాలవైపు త్రిప్పాయి. 1912లో జరిగిన ముస్లింలీగ్ సభలలో నేను హిందూ, ముస్లిం సఖ్యత ఆవశ్యకతను నా ఉపన్యాసాల ద్వారా నొక్కి చెప్పాను. దానితో ముస్లింలు కూడా హిందువులతో కలిసి దేశ క్షేమం కోసం పనిచేయ నిశ్చయించినారు.

గాంధీజీ పరిచయంతో నా జీవితాన్ని దేశసేవకే అంకితము చేశాను. కాంగ్రెస్ సేవలో అంకితమైపోయిన నాకు ఆ కాంగ్రెస్ సంస్థే ఒక కుటుంబమువలె ఉండేది. కాంగ్రెస్‌కు సేవచేసిన మహానాయకులలో కొంతమంది నాకు బంధువుల కంటే ముఖ్యముగా ఉండెడివారు. అటువంటి వారిలో నెహ్రూ కుటుంబం ఒకటి.

మనకు స్వాతంత్ర్యం రాగానే నేను రెండు సంవత్సరాల పాటు ఉత్తరప్రదేశ్‌కు గవర్నరుగా ఉండి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాను. నేను చేసిన నిస్వార్థ సేవలకు అందరూ నన్ను "చల్లని తల్లి" అని కొనియాడారు.
పిల్లలూ ! మీరు కూడా దేశం కోసం త్యాగాలు చేసి గొప్ప వ్యక్తులు కావాలని కోరుకుంటూ ఇంతటితో ముగిస్తున్నాను.

## అభ్యాసం



I. అర్థాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| మధురం | = | తీయని | ప్రఖ్యాత | = | పేరుగాంచిన |
| సంకల్పం | = | బలమైన కోరిక | పంక్తులు | = | వరుసలు |
| లైబ్రరీ | = | గ్రంథాలయం | విహంగం | = | పక్షి |
| మనోహరం | = | మనసును ఆకర్షించేది | కులాంతరవివాహం | = | వేరువేరుకులాల వారితో పెండ్లి |
| సుకుమారం | = | మెత్తదనం | పల్లకీబోయీలు | = | పల్లకిని మోసేవారు |
| జాలర్లు | = | చేపలు పట్టేవారు | అనువాదం | = | తర్జుమా |
| సఖ్యత | = | ఐక్యత | సమస్తము | = | మొత్తము, అంతయు |
| సమర్థవంతం | = | పూర్తిసామర్థ్యంతో | సన్నిధి | = | దగ్గరకు |

II. క్రింది ఖాళీలను పూరించండి.

1. నన్ను ...................................................... అని ఆప్యాయంగా పిలుస్తారు.
2. జనగణమన గీతరచయిత ......................................................
3. రెండువేల ...................................................... తో పద్యనాటకాన్ని వ్రాశాను.
4. నేను ...................................................... అను ఆంగ్ల కావ్యమును రచించాను.
5. నేను ...................................................... రాష్ట్రానికి గవర్నరుగా పనిచేసాను.

III. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. సరోజినీదేవి తల్లిదండ్రులు ఏ కాలేజీని స్థాపించారు ?
2. ఆమె ఏ వయస్సులో మెట్రిక్ పరీక్షలో కృతార్థురాలైనది ?
3. ఆమె మొదటి కవితలు ఎక్కడ జాగ్రత్త పరచారు ?
4. ఎవరి బోధనలు ఆమెను రాజకీయాలవైపు త్రిప్పాయి ?

IV. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. సరోజినీదేవి ఈ సంవత్సరంలో జన్మించింది ? (     )
   (క) 1914 (గ) 1879 (చ) 1949
2. ఆమె వ్రాసిన చక్కని కవిత. (     )
   (క) ప్రేమ (గ) మెహర్ మునీర్ (చ) బంగారువాకిలి
3. ఎవరి పరిచయంతో ఆమె జీవితం దేశసేవకు అంకితం చేసింది ? (     )
   (క) గోపాలకృష్ణ గోఖలే (గ) రవీంద్రనాథ్ ఠాగూర్ (చ) మహాత్మాగాంధీ
4. ఆమెకు ఈ కుటుంబంతో అనుబంధం ఉండేది. (     )
   (క) గాంధీకుటుంబం (గ) నెహ్రూకుటుంబం (చ) రవీంద్రనాథ్‌కుటుంబం

V. ఇతర వచనాలు వ్రాయండి.

1. కవయిత్రి – ....................................
2. నాయకురాలు – ....................................
3. పంక్తులు – ....................................
4. నాటకం – ....................................

VI. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. కవయిత్రి × ....................................
2. రచయిత × ....................................
3. బాలిక × ....................................
4. కృతార్థురాలు × ....................................

VII. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. మధురంగా : ....................................................................................................
....................................................................................................
2. ప్రియమైన : ....................................................................................................
....................................................................................................
3. స్థాపించుట : ....................................................................................................
....................................................................................................
4. కృతార్థురాలు : ....................................................................................................
....................................................................................................

VIII. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. తల్లి = ........................ ........................
2. జబ్బు = ........................ ........................
3. ప్రభువు = ........................ ........................
4. అనువాదం = ........................ ........................

IX. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. సరోజినీదేవి తల్లిదండ్రులు ఎవరు?
2. ఆమె రచనలలోని గొప్పతనాన్ని వివరించండి.
3. ఆమె ముస్లిం లీగ్ సభలలో ఏమని నొక్కి చెప్పారు?
4. ఆమె పిల్లలకు ఇచ్చిన సందేశమేమిటి?

## వ్యాకరణము

ఈ పాఠంలో వచ్చిన క్రియాపదాలను వ్రాయండి.

1. ........................ 2. ........................
3. ........................ 4. ........................
5. ........................ 6. ........................